https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 10
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం / అక్టోబర్ 23 / 2022
https://vijayamdaily.com





# దుకాణాల అనుమతుల్లో... గోల్‌మాల్.. నిజమేనా..?

- పలువురికి పంపకాలు అంటూ వసూళ్లు చేసినట్లుగా వస్తున్న ఆరోపణల్లో నిజముందా..?
- సుమారు రూ.20లక్షలు వసూళ్లు చేశారా..?
- ఇందులో పంచుకున్నదేంతా.?? నిజమేంతా..? అబద్ధమేంతా.?
- టపాసుల దుకాణాల్లో అక్రమ వసూళ్లపై ఫిర్యాదు వస్తే కఠిన చర్యలుంటాయన్న సీపీ
- ఖమ్మం నగరంలో షూరు అయిన టపాసుల విక్రయాలు

## 130 దుకాణాల వద్ద 'ఆ నలుగురు' అక్రమ వసూళ్లకు పాల్పడ్డారా..?

చిన్నారుల నుంచి పెద్దల వరకు బాణాసంచాలు కాలుస్తూ సందడి చేస్తుంటారు. యువత ఎక్కువగా మక్కువ చూపుతూ వేలల్లో ఖర్చు చేస్తూ టపాసులను కాల్చడం మనందరికి తెలిసిందే. అందులో భాగంగానే వ్యాపారులు భారీగా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసి టపాసులను విక్రయాలు చేస్తుంటారు.

➤ వివరాలు 10లో..

# తప్పు చేసిన నిందితులని వదలం

- తప్పు చేసిన వారు పట్టుబడాల్సిందే
- విలేకర్ల సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్.వారియర్
- రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు నిందుతులు అరెస్ట్
- ఖమ్మం చైన్ స్నాచింగ్ కేసులో నిందుతుడు అరెస్ట్
- భారీగా సొత్తు స్వాధీనం
- బాణాసంచా దుకాణాలకు అనుమతిలో అక్రమాలపై ఫిర్యాదు వస్తే కఠినచర్యలు తీసుకుంటాం
- నంబర్ ప్లేట్ లేని వాహనం నడిపితే సీజ్ చేస్తాం
- ఓపెన్ డ్రికింగ్, గంజాయి స్పాట్లపై స్పెషల్ పోకస్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 22(విజయంన్యూస్):** దొంగ తనాలు, నేరాలు చేసిన నిందితుడు తప్పకుండా పోలీసులకు పట్టుబడాల్సిందేనని, ఎవర్ని వదిలే ప్రసక్తే లేదని ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్.వారియర్ స్పష్టం చేశారు. ఇటీవలే ఖమ్మం నగరంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన దొంగతో పాటు ఇటీవలే పలు సంఘటనల్లో నిందితుడిగా ఉన్న మరో వ్యక్తిని జిల్లా పోలీసులు మాటు వేసి పట్టుకుని, వారి వద్ద నుంచి దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకున్న సందర్భంగా పోలీస్ కమీషనర్ శనివారం ఖమ్మం కమీషనరేట్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను మీడియాకు

– మిగతా 2లో

# నైతిక విలువల నుంచే చట్టాలు..

- జిల్లా జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావు
- ఖమ్మంలో పర్యటించిన జిల్లాప్రధాన న్యాయమూర్తి



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** అనాదిగా ప్రజల్లో ఉన్న నైతిక విలువలనుంచే చట్టాలు వచ్చాయని, ఈ చట్టంను పాటించడం ద్వారా పలు సామాజిక దురాచారాలను నిర్మూలించవచ్చుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి.శ్రీనివాసరావు అన్నారు. "నాల్సా" రూపొందించిన పథకాలు, సాంఘిక దురాచారాల నిర్మూలనలను ప్రచారం చేసి అవగాహన పెంపొందించే నిమిత్తం శనివారం ఉదయం న్యాయసేవాధికార సంస్థ నుంచి అవగాహన ర్యాలీని ప్రధాన న్యాయమూర్తి

– మిగతా 2లో






# ప్రభుత్వాసుపత్రిలో మహిళ మృతి

## మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): ఖమ్మం ప్రభుత్వప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. వైద్యులు నిర్లక్ష్యం కారణంగానే మహిళా చనిపోయిందని ఆరోపించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం సాతానుగూడెం కు చెందిన మమత(21) గత 20 రోజుల క్రితం ఖమ్మం మాతా శిశు కేంద్రంలో నార్మల్ డెలవరీ కోసం వచ్చింది. ఆమెకు నార్మల్ డెలవరి చేయగా, పొట్టపై కుట్లు వేశారు. అనంతరం ఇంటికి పంపించారు. అయితే పొట్ట కు సక్రమంగా కుట్లు వేయకపోవడంతో ఆమె నొప్పితో తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు శుక్రవారం మమతను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకరాగా వాళ్లు చేర్చుకున్నారు. అయితే మమతకు మెరుగైన వైద్యం అందించకపోవడంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మమత మృతి చెందిన విషయాన్నికూడా చెప్పకుండా గోప్యంగా ఉంచారని, అత్యవసరం అని చెబితే తమ బిడ్డను ప్రైవేట్ ఆసుపత్రికైనా తీసుకెళ్లి రక్షించుకునేవాళ్లమని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మృతి చెందే వరకు వైద్యులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట బేటాయించారు. ఆందోళన చేశారు. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామినిచ్చి ఆందోళను విరమింపజేసినట్లు తెలిసింది.





# తలారితో కేక్ కటింగ్

## అవాక్కైన జనం.. హాజరైన అమాత్యుడి వ్యక్తిగత అనుచరుడు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): అధికార పార్టీకి చెందిన కీలక నాయకుడు.. ఓ కార్మిక సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న వ్యక్తి.. ఆయన ఎందరో కార్మికులకు ఆదర్శనీయుడు.. అలాంటి నాయకుడు పుట్టిన రోజు వేడుకలు ఎలా జరగాలి.. దమ్మారే దమ్మ్ అన్నట్లు జరగాలని భావించినట్లు అభిమానులు.. ఇంకేముంది.. అధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారితో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. దీంతో జనం అవాక్కవ్వడం ఒక ఎత్తైతే, ఆ వేడుకలకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు హాజరై తలారితో కేక్ కట్ చేయించడం మరో ఆశ్చర్యకరంగా మారింది.. పుట్టిన రోజు వేడుకలను జాగ్రత్తగా చేసకోవాల్సిన గులాబీ పార్టీ నాయకులు తలార్లతో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం పట్ల విమ్మర్శలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా చేసుకోవడం, ఆ రోజు సందడిగా ఉండటం, ముఖ్యంగా నాయకులు పెద్ద ఎత్తున చేసుకోవడం మనమంతా చూశాం. నాయకులు చేసే ప్రతి పుట్టిన రోజు వేడుక పదిమందికి ఆదర్శంగా ఉండాలని అనుకుంటారు.. కానీ ఖమ్మంలో గులాబీ పార్టీకి చెందిన నాయకుడు పుట్టిన రోజు వేడుక అత్యంత వైభవంగా జరిగిందనే చెప్పాలి.. నాయకులు, కార్యకర్తుల, కార్మికులు అందరు ఒక వద్దకు చేరుకుని పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. అయితే ఇందులో ఒక అశ్చర్యకరమైన, విచిత్రమైన సంఘటన జరిగింది. అధికార పార్టీ నాయకుడు కావడంతో కొంత వేరైటీగా ఉండాలని అనుకున్నాడేమో తెలియదు కానీ చిన్న కత్తితో కాకుండా తలార్ తో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తలార్ ను గాలిలోకి తిప్పి ఆ తరువాత కేక్ కట్ చేసిన ఆ నాయకుడికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత అనుచరుడు రవికిరణ్ కట్ చేసిన కేక్ ను తినిపించి శుభాకాంక్షలు చెప్పడం గమనర్హం. అందరికి అదర్శంగా ఉండాల్సిన ఈ నేతలే తలార్లతో పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటుంటే, వారిని ఆదర్శంగా తీసుకునే యువకులు ఎలాంటి కత్తులతో పుట్టిన రోజువేడుకలు జరుపుకుంటారో..? అని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

# తప్పు చేసిన నిందితులని వదలం




(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఖమ్మం నగరంలోని కమాన్ బజార్ లో ఓ ఇంట్లో చొరబడిన వ్యక్తి వృద్ధురాలి మెడలో ఉన్న చైన్ ను లాక్కెల్లిన సంఘటన మీ అందరికి తెలిసిందేనని తెలిపారు. ఆ చైన్ స్నాచింగ్ కు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం రూరల్, ఖమ్మం నగర పోలీసులు చాలెంజ్ గా తీసుకుని కేసును చేదించారని తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఖమ్మం సీసీఎస్, ఖమ్మం 1 టౌన్ పోలీసులు నగరంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో వాహనల తనిఖీలో నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పద కనిపించిండంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు.




నిందుతుడు ఖమ్మం రూరల్ మండలం, పెద్ద వెంకటగిరి గ్రామానికి చెందిన పెయింట్ వర్కర్ కాలేపొంగు నవీన్ గా గుర్తించినట్లు తెలిపారు. ఇటీవల నగరంలోని కమాన్ బజర్ ప్రాంతంలో ఓ ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు దొంగలించి పారిపోయిన ఘటనలోని నిందుతుడుగా గుర్తించి అతని నుండి రూ.1.20లక్షల విలువ గల 3. 32 తులాల బంగారు వస్తువును స్వాదీనం చేసుకునట్లు తెలిపారు. ఈ దొంగతనం ఎందుకు చేశాని నిందితుడ్ని పోలీసులు అడగ్గా అక్రమ వడ్డీదారుల నుండి అప్పుగా తీసుకున్న డబ్బుకు వడ్డీ డబ్బు తిరిగి చెల్లించలేక దొంగతనం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. అతన్ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల్లో వరస చోరీలు..నిందితుడ్ని పట్టుకున్న కారేపల్లి పోలీసులు

ఆంద్ర, తెలంగాణ రాష్ట్రాలలో వరుస చోరిలు చేస్తూ.. తప్పించుకొని తిరుగుతున్న మరో నిందుతుడిని శనివారం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద కారేపల్లి, సిసిఎస్ పోలీసులు పట్టుకున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. కారేపల్లిలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ప్రస్తుతం ఖమ్మం నగరంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో నివాసం వుంటున్న ముదిగొండ మండలం, మల్లన్నపాలేం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ రఫీ అలియాస్ నూర్ మహమ్మద్, అదుపులోకి తీసుకొని విచారించగా ఆంద్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఇటీవల ఐదు చోరీలు చేసినట్లు అంగీకరించాడని తెలిపారు. ఈ నిందుతుడి నుండి రూ.3.70లక్షల విలువ చేసే 8.13 తులాల బంగారు వస్తువులు, వెండి చోరిసొత్తు రికవరీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నిందుతుడుగా రఫీ ఖమ్మం సబ్ జైల్ లో ఉన్నప్పుడూ పలు కేసుల్లో అరెస్టైన నిందితుడు నిరంజన్(సబ్ జైల్ హెడ్ కానిస్టేబుల్) తో పరిచయం ఏర్పాటైందని, అతనితో పాటు కడప వెళ్ళి అక్కడ కొన్ని దొంగతనాలు చేసి పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు.

ఇద్దరు కలసి కడప జైల్ కి వెళ్ళారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు హైదరబాద్, ఖమ్మం, పరిసరప్రాంతాలలో సుమారు 90 చోరీ కేసుల్లో నిందితుడు కాగా ఇతని పై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీసు స్టేషన్ లో 2009లో పి.డి.యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు.

### ప్రైవేట్ పైన్సాయిర్లను హెచ్చరించిన సీపీ

గ్రామాల్లో, పట్టణాల్లో అనుమతులు లేకుండా ప్రైవేట్ పైనాన్స్ దారులు, వడ్డీలకు ఇచ్చేవారు అక్రమంగా అత్యధిక వడ్డీలకు పైనాన్స్ చేస్తూ ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నారని, అలాంటి వారి కోసం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గంజాయి, గుట్కా రవాణా చేసే అంశంపై కూడా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రైవేట్ స్థలాల్లో, కొన్ని గుర్తించిన ప్రదేశాల్లో గుంపులుగా చేరి మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి ప్రాంతాలను కూడా గుర్తిస్తున్నామని, తరువాత ఆ కేంద్రాల్లో నిత్యం నిఘా ఉంచుతామని అన్నారు. నిందుతులను పట్టుకొని,చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్న సీసీఎస్ ఏసీపీ టి. రవి, రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, సీసీఎస్ సీఐ ఎన్. మల్లయ్య స్వామి, పి. నవీన్, ఖమ్మం 1 టౌన్ ఎస్.హెచ్.ఓ, కారేపల్లి ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ రివార్డులను అందించి అభినందించారు.



# నైతిక విలువల నుంచే చట్టాలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ప్యానల్ న్యాయవాదులు, పారాలీగల్ వాలెంటీర్లు, ఎన్.సి.సి క్యాడెట్లు, పోలీసులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించి ప్రసంగించారు. వరకట్న నిర్మూలన, భ్రూణ హత్యలు చేయకపోవడం, ఆత్మహత్యలకు పాల్పడకపోవడం వంటివి అన్నీ నైతిక నియమాలేనని, ఇవి ప్రజలలో విఫలం కావడం వల్లే చట్టాలు వచ్చాయన్నారు. ఇటువంటి నైతిక నియమాలను ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే 'బంగారు భారతదేశం' ఏర్పడుతుందన్నారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ జాతీయ న్యాయసేవాధికార సంస్థ రూపొందించిన వివిధ పథకాలను తెలుసుకొని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ జావేద్ పాషా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలీ కోర్టు వద్ద నుండి ప్రారంభమై ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తిరిగి కోర్టుకు చేరుకుంది. ర్యాలీలో "నాల్సా" పథకాలను తెలియ చేసే కార్డులను ప్రదర్శించారు. ఈ పథకాలు మరియు వివిధ చట్టాం శాలను గురించి నినాదాలు చేసి ప్రజల దృష్టిని ఆకర్షించాయి. అనంతరం న్యాయమూర్తి జావీద్ పాషా ఎన్.సి.సి క్యాడెట్లకు నాల్సా పథకాలు మరియు ఉచిత న్యాయ సహాయంలపై రూపొందించిన ప్రచార ప్రతులను పంపిణీ చేశారు. ర్యాలీలో న్యాయమూర్తితో పాటు బార్ ఆసోసియోషన్ అధ్యక్షుడు జి.రామారావు, ట్రాఫిక్ ఏ.సి.పి రామోజి రమేష్, న్యాయవాదులు ఇమ్మడి లక్ష్మినారాయణ, కళ్యాణి, డి.శ్రీనివాసరావు, ఎం.రవి కుమార్, డి.వెంకటేశ్వర్లు, ఎం.కన్నాంబ, అన్నం శ్రీనివాసరావు, సి.డబ్లూ,సి సభ్యులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యకళాశాల భవనాలను పరిశీలించిన కలెక్టర్

### హాజరైన విద్యా సంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 22(విజయంన్యూస్):** జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల ఏర్పాటుకు భవనాలు, సదుపాయాలకల్పనకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డా. రమేష్ రెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ప్రస్తుత కలెక్టరేట్



విసి హాల్, ప్రజ్ఞ సమావేశ మందిరం, రికార్డు రూమ్, సివిల్ సప్లయి భవనం, ఇవిఎం గోడౌన్, రోడ్లు భవనాల శాఖ కార్యాలయాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మంజూరయిన వైద్య కళాశాల ప్రస్తుత కలెక్టరేట్, ఆర్ అండ్ బి కార్యాలయాల స్థానంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ పనులకు రూ. 68 కోట్లు, రూ. 98 కోట్లు భవనాలు సదుపాయాలకల్పనకు మొత్తంగా రూ. 166 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. హాస్టల్ కొరకు బాలుర, బాలికలకు విడివిడిగా భవనాలు గుర్తించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతుల ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్య సంచాలకులు డా. రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్న భవనాలకు అవసరమైన మార్పులు చేసుకొని ఉపయోగం లోకి తేవాలని అన్నారు. ఖాళీ ప్రదేశాలలో భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. కాలేజి కౌన్సిల్ హాల్, ప్రిన్సిపాల్ చాంబర్, ఆకాడమిక్ సెక్షన్, హిస్తాలజి ల్యాబ్, లెక్చర్ హాల్ తదితరాల ఏర్పాటుకు చర్యలు



చేపట్టాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రమాణాల మేరకు తరగతి గదులు, ల్యాబ్ తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, వైద్య విద్య సంయుక్త సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్,జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ డా. శ్రీనివాస్, టీఎస్ ఎంఎస్ఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, ఆర్ అండ్ బి డిఇ విశ్వనాథ్, అధికారులు, తదితరులు ఉన్నారు.



### ఘనంగా టిఆర్ఎస్ కేవీ రాష్ట్ర కార్యదర్శి

# పుట్టినరోజు వేడుకలు

**(ఖమ్మం-విజయం న్యూస్):** టిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ పుట్టినరోజు వేడుకలను టిఆర్ఎస్కెవి ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల కిరణ్ పాల్గొని మాట్లాడారు. నిరంతరం కార్మికుల సమస్యలపై స్పందిస్తూ కార్మిక సంఘం నాయకుడిగా పాల్వంచ కృష్ణ కి మంచి పేరు ఉందని మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షులు ఎండీ.వై పాషా, తెరాస పార్టీ నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, సంఘం నాయకులు వేమా సెలవరాజ్, దుర్గాప్రసాద్ గుప్తా, దడ వాయి సంఘం అధ్యక్షులు మోటే కుమార్, ఎస్ కె. జానీ మియా, ఎస్ కె. సలీం, వీరేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, చౌదరి, ఆంజనేయులు, గుంటి శీను, కుక్కల రామకృష్ణ, నాయుడు, దేవా మరియు వివిధ అడ్డాల ప్రెసిడెంట్స్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# చర్లలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**చర్ల,అక్టోబర్ 22 (విజయం న్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శని



వారం భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలోని చర్ల మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, మొగళ్లపల్లి, సి. కత్తగూడెం, సుబ్బంపేట, చర్ల, కేశవపురం, తేగడ, గొమ్ముగూడెం, చిన్న మిడిసిలేరు, సత్యనారాయణపురం, ఆర్. కొత్తగూడెం, కుదునూరు, దేవరపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబసభ్యులను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు బాధితులను, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి, ఓదార్చారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థికసాయాలను అందజేశారు.



పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటితో పాటు కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.


విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది..
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది..
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.



కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించండి
8309315365

# పోలీసుల త్యాగాలు మరువలేనివి..

- విజయవంతమైన పోలీసుల రక్తదాన శిబిరం...
- రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు




**మణుగూరు, అక్టోబర్ 22, (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాల మేరకు అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరుల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం స్థానిక ఇల్లందు క్లబ్లో మణుగూరు సబ్ డివిజన్ డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని గతంలో కరకగూడెం రాళ్లవాగు ప్రాంతంలో జరిగిన బాంబు బ్లాస్టింగ్ ఇప్పటికీ ఓ పీడకలే అని ఆయన అన్నారు. అసువులు బాసిన అమరుల కుటుంబాలు ఇప్పటికీ ఎన్నో బాధలు పడుతున్నాయని అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అనంతరం పలువురు స్వచ్ఛంద సేవ సంస్థలు మీడియా మిత్రులు పోలీసులు వ్యాపారులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు సిద్ధార్థ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్ కుమార్ పండ్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు, ఎంపీపీ కారం విజయ కుమారి, మణుగూరు సబ్ డివిజన్ సిఐలు మణుగూరు సిఐ ముత్యం రమేష్, అశ్వాపురం సిఐ సిహెచ్ శ్రీనివాస్, బయ్యారం సీఐ రాజగోపాల్, బయ్యారం ఎస్సై టివిఆర్ సూరి, అశ్వాపురం ఎస్ఐ సముద్రాల జితేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, మండల అధ్యక్షులు ముత్యం బాబు, జిల్లా నాయకులు. వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కుర్రి నాగేశ్వరరావు,అడబాల వెంకటేశ్వర్లు, బర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో క్రికెట్ టోర్నమెంట్ విజేత ఖమ్మం

**(ఖమ్మం-విజయం న్యూస్):** గత మూడు రోజులు పాటు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో ఖమ్మం పట్టణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సీనియర్ క్రికెటర్స్ వర్సెస్ ఖమ్మం క్రికెటర్స్ మధ్య క్రికెట్ పోటీలను నిర్వహించామని సర్దార్ పటేల్ స్టేడియం నెట్స్ ఇంచార్జ్, మహిళా క్రికెట్ కార్యదర్శి మహమ్మద్ మతిన్ తెలిపారు. శనివారం హైదరాబాద్ అండర్ 14 వర్సెస్ ఖమ్మం టౌన్ క్రికెట్ అసోసియేషన్ జరిగిన పోటీల్లో హైదరాబాద్ జట్టుపై ఖమ్మం టౌన్ క్రికెట్ అసోసియేషన్ జూనియర్ బాలురు గెలుపొందారని తెలిపారు. అదేవిధంగా సీనియర్ విభాగము నందు ఏసీఈ హైదరాబాద్ క్రికెట్ అకాడమీ విజేతగా నిలిచిందన్నారు. చక్కటి చక్కటి ప్రతిభాపాటవాలు చూపించిన ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ జూనియర్స్ ఛాంపియన్లుగా నిలిచి పోలీసు అమరవీరుల స్మారక ట్రోఫీని అందుకున్నారు. సీనియర్ విభాగం నందు ఏసీఈ క్రికెట్ అకాడమీ హైదరాబాద్ వారు ట్రోఫీనీఅందుకున్నారు. విజేతలకు జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి విజేతలకు ట్రోఫీలు అందజేశారు. విజేతల ఉద్దేశించి పరంధామ రెడ్డి మాట్లాడుతూ మంచి క్రీడాకారులుగా ఎదగాలని భవిష్యత్తులో ఉన్నత ఆశయాలతో ఎదగాలని పేర్కొన్నారు. మహిళా క్రికెట్ కార్యదర్శి మహమ్మద్ మతీన్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలను వీర పోరాటం చేసి అసువులు బాసిన పోలీస్ కుటుంబాలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. పోటీలు ఈనెల 20, 21, 22 తేదీల్లో జరిగిన పోటీలలో చక్కటి ప్రతిభగల క్రీడాకారులు పాల్గొన్నారు అని ప్రత్యేకంగా ఏసీఈ హైదరాబాద్ క్రికెట్ అకాడమీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీల నిర్వహణ కొరకు సీనియర్ క్రికెటర్ విజ్జి, వీరేష్ గౌడ్, రాజకుమార్ సీనియర్ రంజి ప్లేయర్ , వెంకట్ నారాయణ, అజార్ , పవన్ సురేష్, ఓలేటి సాంబ మూర్తి, క్రీడా అవుత్సాహికలు క్రీడాకారులు పాల్గొన్నారు.








# దేశంలో వాహన రంగం కుదేలైంది : మంత్రి అజయ్

- రవాణశాఖ అధికారులు ఇబ్బందులు పెడితే ఊరుకోను...
- గ్రీన్ ట్యాక్స్ ను తగ్గిస్తాం: రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** దేశంలో వాహన రంగం కుదేలవ్వడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో లారీ యాజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో కరోనా ఉధృతితో లారీలు తిరగలేదనే ఉద్దేశంతో ట్యాక్స్ ను కూడా రద్దు చేశామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. కరోనాతో ఫిట్ నెస్ సర్టిఫికేట్స్ రెన్యూవల్ చేసుకోలేని కారణంగా రోజుకు 50 రూపాయల ఛార్జ్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ రద్దు చేశారని చెప్పారు. గ్రీన్ ట్యాక్స్ ను తగ్గిస్తామన్నారు. 12ఏళ్ల లోపు సర్వీసు ఉన్న వాహనాలకు రూ.1500, 12ఏళ్లకు పైగా సర్వీసు కలిగిన వాహనాలకు రూ.3000 ఉండేలా వెసులుబాటు కల్పిస్తామని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. వాహనాల లైసెన్స్ లను అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకుండా చూస్తామన్నారు. ఎక్కడైనా రవాణశాఖ అధికారులు ఇబ్బందులు పెడితే తన దృష్టికి తీసుకుని రావాలని మంత్రి అజయ్ కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటిస్తామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కేసీఆర్, కేటీఆర్ చేతుల్లోనే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని చిల్లరమల్లర రాజకీయాలు చేసే వారికి బుద్ధి చెప్పాలన్నారు. లారీ డ్రైవర్లను, యజమానులను, కార్మికులను కడుపులో పెట్టుకుని చూసుకుంటామని మాకు పేదలు కావాలి.. పెద్దలు కావాలి అని సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.



# సీఎంఆర్ఎఫ్‌తో పేదల బతుకుల్లో వెలుగులు

- ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ

**ఖమ్మం, అక్టోబర్ 22:** సీఎం కేసీఆర్ ఎంతో దూర దృష్టితో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ పథకం పేదలు జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కారేపల్లి మండలాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ. 95వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ అద్భుత పథకమని అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రుల పాలై, చికిత్స చేయించుకుంటున్న పేదలను ఈ పథకం ఎంతగానో ఆదుకుంటుందని అన్నారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చారని, ఇది ఒక చరిత్ర అని కనకమేడల అన్నారు. కార్యక్రమంలో పార్టీ సింగరేణి మండల నాయకులు బత్తుల శ్రీనివాసరావు, చంద్రుగొండకు చెందిన తేజావత్ వెంకటేశ్వర్లు, లబ్ధిదారులు జి. అభిషేక్, జి. గురవమ్మ, ఎ.విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీ నామ కృషి

- మధిరలో నవజీవన్ ఎక్స్ ప్రెస్ హాల్ట్ కు సుముఖత
- రైల్వే జీఎం నుంచి ఎంపీకి సమాచారం.
- మధిర ప్రాంత ప్రజల హర్షం
- ఎంపీ నామకు కృతజ్ఞతలు

**ఖమ్మం, అక్టోబర్ 21(విజయంన్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పండుగ సందర్భంగా మధిర ప్రాంత ప్రజలకు శుభవార్తను అందించారు. ఎంపీ నామ ప్రత్యేకించి చేసిన కృషి, చొరవ ఫలితంగా మధిర రైల్వే స్టేషన్ లో నవజీవన్ (12655 / 12656 ) ఎక్స్ ప్రెస్ రైలును నిలుపుదల చేసే విషయంలో మార్గం సుగమమైంది. ఈ అంశాన్ని పరిశీలిస్తామని రైల్వే ఉన్నతాధికారులు తెలియజేశారు. ఈ మేరకు సంబంధిత రైల్వే ఉన్నతాధికారుల నుంచి ఎంపీకి లేఖ అందింది. గత నెలలో ఈ విషయమై మధిర ప్రాంతానికి చెందిన ప్రజలు, ఖమ్మం రైల్వే ప్రయాణీకుల సంఘం వారు ఎంపీని కలిసి, వినతి పత్రం అందజేయగా, ఎంపీ నామ వెంటనే స్పందించి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు లేఖ రాశారు. నిత్యం ఖమ్మం నుంచి దాదాపు 200 మంది ప్రయాణీకులు ఉద్యోగం, వ్యాపారం, వివిధ రకాల పనుల నిమిత్తం మధిర, ఎర్రుపాలెం వరకు ప్రయాణం చేస్తున్నారని, కొండపల్లి - రాయనపాడు రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు వల్ల ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ రైలు రద్దు చేయడంతో ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఎంపీ నామ, రైల్వే జీఎం దృష్టికి తీసుకొచ్చారు. మధిరలో నవజీవన్ ఎక్స్ పెన్ రైలును నిలుపుదల చేసినట్లయితే ఉ ద్యోగులకు, వ్యాపారులు, ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీ వివరించారు. అంతేకాకుండా గత నెలలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు లేఖ రాయడమే కాకుండా ప్రత్యేకించి, ఆయనతో మాట్లాడడం కూడా జరిగింది. ఫలితంగా తాజాగా ఈ విషయమై దక్షిణ మధ్య రైల్వే (సికింద్రాబాద్ ) జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఎంపీకీ లేఖ రాశారు. ఎంపీ నామ రాసిన లేఖ మేరకు మధిర రైల్వే స్టేషన్లో నవజీవన్ ఎక్స్ ప్రెస్ ను నిలుపుదల చేసే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని, త్వరలోనే ఇందుకు సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అరుణ్ కుమార్ జైన్ ఎంపీకి పంపిన లేఖలో స్పష్టం చేశారు. దీంతో మధిర ప్రాంత ప్రజలు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, రైల్వే ప్రయాణీకుల సంఘం వారు ఎంపీ నామకు కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి, రైల్వే ఉ న్నతాధికారులతో మాట్లాడి, మధిర ప్రాంత ప్రజల కోరికను నెరవేరుస్తున్నందుకు ఎంపీకి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సందర్శించిన నాగరాజు,శేఖర్, సైదులు



**మణుగూరు అక్టోబర్ 22( విజయం న్యూస్):** మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలను శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ పర్యవేక్ష కులు నాగరాజు, శేఖర్, సైదులు సందర్శించి విద్యార్థుల కనీస సామర్థ్యా లను పరిశీలిం చారు. మణుగూరులోని నాలుగు కాంప్లెక్స్‌లో గల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు .అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలన్నారు. పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు ముందుగా ప్రిపేర్ అయ్యి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు సాధించలేకపోతే తరగతి సామర్థ్యాలు సాధించడం అసాధ్యమన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని కొనసాగించి విద్యార్థులు సామర్థ్యాలను సాధించేవారిగా తీర్చిదిద్దాలన్నారు .ఈ సమావేశంలో ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ జి నాగశ్రీ ,ఎంఈఓ వీరస్వామి, హెచ్ఎంలు పటేల్, లక్ష్మీనారాయణ, శ్రీలత ,పిఎన్ఆర్ శర్మ, కోటేశ్వరరావు ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..

## గుడ్ మార్నింగ్ అమెర్ధ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మట్టపల్లి సాగర్ యాదవ్

**అశ్వాపురం అక్టోబర్ 22 (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనల మేరకు, బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు నజీర్ షోను అధ్వర్యంలో



నిర్వహించే గుడ్ మార్నింగ్ అమెర్ధ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం మండలం అమెర్ధ పంచాయితీలోని అమెర్ధ కాలనీలో ముఖ్య అతిథిగా హాజరై పర్యటించిన పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మట్టపల్లి సాగర్ యాదవ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోదుగు వంశీ, ప్రధాన కార్యదర్శి ఇరుగు నాగారాజు, దేగల కళ్యాణ్, మేకల జీవన్, ఎడెల్లి ప్రణయ్, యాసా శేఖర్, భాస్కర్, సుహాసిని, కరుణ, మౌనిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ఏన్కూరు, అక్టోబర్ 22(విజయం న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.వెంక టేశ్వరరావు అన్నారు. శనివారం కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ



సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల ప్రగతికి సోపానాలని అన్నారు. ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని, మంచి ఫలితాలు సాధించి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉత్సాహంగా పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- క్రికెట్ ఆడిన పోలీస్ కమీషనర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా పోలీస్ టీమ్‌ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ శిక్షణ కేంద్ర మైదానంలో రెండు పోలీస్ టీమ్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ క్రికెట్



మ్యాచ్ తిలకించారు. మొదటగా కోచ్ మతీన్ టాప్ వేసారు. టాస్ గెలిచిన రాయల్ చాలెంజ్ పోలీసు జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. పోలీస్ కమిషనర్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 66 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన వారియర్ జట్టు 8.2 ఓవర్లలో 67 పరుగులు చేయడంతో వారియర్ పోలీస్ జట్టు విజయం





సాధించింది. ఇరు జట్లు పోటా పోటీగా తలపడటంతో మ్యాచ్ ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. నిత్యం బిజీగా ఉండే పోలీసులు కొంతసేపు ఆహ్లాదకరంగా గడిపారన్నారు. పోలీసుల మధ్య మంచి కో ఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించామని, ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆట విడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీ లు రామోజీ రమేష్ , అంజనేయులు, భస్వారెడ్డి, వేంకటేశ్, ప్రసన్న కుమార్, రహెమాన్, వెంకటస్వామి, రవి, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## పోడు భూమలు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందుతాయి

- జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్,అక్టోబర్ 22(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని కృష్ణ సాగర్ గ్రామపంచాయతీ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగాకాంతారావు ఆదేశాల మేరకు శనివారం క్రిష్ణసాగర్ పంచాయతీ పరిధిలో గల పోడు భూముల భూముల సర్వేలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వేలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి సహాయ సహకారాలు అందించడంతో పోడు భూముల సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోడు రైతులు ప్రతి ఒక్కరూ తగిన వివరాలను నమోదు చేపించుకోమని చెప్పారు. పోడు భూమలు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందుతాయని అన్నారు పోడు సాగుదారులకు హక్కు కలుగుతుంది అన్నారు .అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తారని పట్టాలు వచ్చిన రైతులకు రైతుబంధు పథకం అమలు చేయడం జరుగుతుంది అన్నారు.పోడు భూముల సమస్య పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగాకాంతారావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని అనేకసార్లు సమస్యలను సీఎం కి వివరించడం జరిగింది . దీంతో సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకారం పోడు సర్వే జరుగుతుందన్నారు .త్వరలోనే సర్వే పూర్తి అవుతుందని పోడు సాగుదారులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కె.వెంకటేశ్వర్లు



. ఉప సర్పంచ్.గోవిందు ,.గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, సొసైటీ డైరెక్టర్ గోవర్ధన్.. ఏఫ్ఆర్‌సి కమిటీ సభ్యులు, ఉపేంద్ర, శ్రీను, నాగ రాజు, రాజేష్, శ్రీనాద్., వెంకటేశ్వర్లు, రాంచంద్ర, సురేష్, హనుమంత రావు, ఆడవిశాఖ అధికారులు. పోడు రైతులు. మహిళ రైతులు గ్రామ పెద్దలు. గ్రామస్తులు.బి ఆర్ స్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు..

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ 121వ జయంతి వేడుకలు

**కారేపల్లి అక్టోబర్22 (విజయం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలో శనివారం వైరా శాసనసభ్యులు గౌరవ లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారం, ఆదివాసి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ 121వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టి అర్ యస్ మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, తెరాస పార్టీ మండల మీడియా కో ఆర్డినేటర్ భూక్య రాంకిషోర్ నాయక్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పూనెమ్ శివరాం, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ పాషా, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తిప్పరపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అద్యక్షులు బానోత్ వీరన్న(చక్రం), వాంకుడోత్ కరణ్ సింగ్, నాయకులు కల్తీ అరుణ్ కుమార్, ఈసాల రాంబాబు జిల్లా ఉప అధ్యక్షుడు, ఎట్టి సత్యనారాయణ జిల్లా నాయకులు, ఈసం భాస్కర్ మండల ప్రధాన కార్యదర్శి, మండల నాయకులు పాయం నాగరాజు, జబ్బా శివరాం, బొర్రా వరప్రసాద్ తదితరులు.



## విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ ఎంతో అవసరం..

**మణుగూరు అక్టోబర్ 22 (విజయం న్యూస్):** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ ఎంతో అవసరమని మణుగూరుకు చెందిన మోటివేషనల్ స్పీకర్ అండ్ కెరీర్ కోచ్ ఉప్పల శ్రీకర దుర్గ ప్రసాద్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రొఫెషనల్ రెజ్యూమ్



రైటింగ్, సమర్థవంతమైన బృంద చర్చలు, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్ మరియు ఇంటర్వ్యూలో వ్యవహరించాల్సిన అంశాలపై వివరించారు. ఉత్తమ విద్యార్థి మరియు బ్రోమిన్ ఇన్ఫోటెక్ సంస్థలు కలిసి పాల్వంచలోని కె ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.

విద్యార్థులకు చదువు మంచి అవకాశాలను కలుగ చేస్తుందని.. సాఫ్ట్ స్కిల్స్ అందిన ఆ అవకాశాల్లో రాణించేలా చేస్తుందని. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విజయం పొందాలంటే సాఫ్ట్ స్కిల్స్ పాత్ర ఎంతో ఉందని శ్రీకర వివరించారు.

### జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులుగా

## జక్కుల ప్రకాష్ యాదవ్

**కామేపల్లి అక్టోబర్ 22(విజయం న్యూస్):** జాతీయ జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులుగా జక్కుల ప్రకాష్ యాదవ్ ను ఎంపిక చేసారు. జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా



అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం గ్రామ స్థాయిలోకి ఉద్యమాన్ని తీసుకువెళ్లడానికి కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన జక్కుల ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ తనను జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా నియమించినటువంటి అధ్యక్షులకు, సంఘంలో వివిధ పదవులులో ఉన్నటువంటి వారికి కృతజ్ఞతలు తెలిపారు. బాల్య వయసు నుండే అనేక విద్యార్థి ఉద్యమాలలో పాల్గొంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.

కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామ యాదవ సంఘం యూత్ అధ్యక్షులుగా పనిచేసి జిల్లా స్థాయి పదవులు పొందడానికి ప్రోత్సహించినటువంటి మద్దులపల్లి గ్రామ పెద్దలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సంఘ బలోపేతానికి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కాసోజు రఘుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం వేణు , జిల్లా ఉద్యోగుల సంఘ అధ్యక్షులు చంద్రకాని రమణా యాదవ్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోతగాని రమణ కుమార్ , జిల్లా ఆఫీసు ఇన్చార్జి , యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### టపాసులు కాల్చేటప్పుడు

## జాగ్రత్తలు తీసుకోవాలి

### - ఏసిపి వెంకటేష్

**ఏన్కూరు, అక్టోబర్ 22(విజయం న్యూస్):** దీపావళి పండగ సందర్భంగా




టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏసిపి వెంకటేష్ అన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండగలలో దీపావళి ఒకటని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచిన పండుగ దీపావళి అని అన్నారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండగ జరుపుకోవాలని కోరారు. ఏసిపి వెంకటేష్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## పేద కుటుంబాలలో వెలుగులు నింపడమే సీ.ఎం. కేసీఆర్ ధ్యేయం

- **బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 22(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో స్థానిక తాసిల్దార్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సుమారు 21 మంది లబ్ధిదారులకు 21 లక్షల విలువగల చెక్కులను తాసిల్దార్ భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేసిన... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ...

పేద కుటుంబాలలో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని అన్నారు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో రూ.100,116/ల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనటువంటి అనేక పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని రైతుబంధు రైతు బీమా ఇవే కాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు, పేదల కష్టాలు దగ్గర దగ్గర నుండి చూసిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారని అన్నారు, ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారులంతా మరింత మంది అర్హులకు పథకం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు కృషి చేయాలని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల పెండ్లిలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు, ఆడబిడ్డల పెండ్లిల్లా తల్లిదండ్రులకు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకం ప్రవేశపెట్టారు అన్నారు, దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రోత్స సంక్షేమ పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసానీ శ్రీనివాసరావు, మండల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణారెడ్డి, వర్కింగ్




ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల యువజన అధ్యక్షులు గొనెల నాని,స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, మండల ప్రధాన కార్య దర్శి జక్కం సుబ్రమణ్యం, మండల ప్రధాన కార్యదర్శిమొండెద్దులు వెంకటేశ్వర రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోహిల్ పాషా, మైనరిటీ మండల ఉపదక్షదు గుల్ మొహమ్మద్, ఏ.ఎం.సి డైరెక్టర్ శ్రీను నాయక్, సారపక టౌన్ ప్రెసిడెంట్ కొనకాంచి శ్రీను, సారపక టౌన్ ప్రధాన కార్యదర్శి ఏసోబు, మాజి ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, మాజి జెడ్పీటీసీ బుపాల్లి నర సింహా రావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బర్ల సత్యనారాయణ, వేణు, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆపరేటర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- **ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి!**
- **సింగరేణిఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు**



**మణుగూరు రూరల్ అక్టోబర్ 22 (విజయం న్యూస్):** మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ల పదోన్నతులు మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నాడు ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి కి గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు వి ప్రభాకర్ రావు కి, ఏరియా ఈ పి ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో ఆపరేటర్ల సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు నా సర్ పాషా మాట్లాడుతూ ఈపి ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి కొత్తగూడెం రీజియన్ స్థాయిలో స్పెషల్ గ్రేడ్ వేకెన్సీ గత నాలుగు సంవత్సరాలుగా ఖాళీలు భర్తీ చేయక నిలిచిపోయిన పరిస్థితిని అదే విధంగా ఏరియాలో ఎక్స్ కావేషన్ క్యాటగిరి బి గ్రేడ్ ప్రమోషన్స్ కై, 1-9-2022 నాటికి అర్హత పొందిన ఆపరేటర్లు అనేక మంది ఉన్నారని వీరికి పదోన్నతులు కల్పించేందుకు తగు చర్యలు చేపట్టవలసినగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు అలాగే డి - సి, సి-బి , పదోన్నతులు కూడా భర్తీ చేయాలని కోరుతున్నాము వీటితో పాటు ప్లేడేలపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతున్నాము, మణుగూరు ఏరియా హాస్పిటల్లో వైద్య సౌకర్యం మెరుగుపరచాలన్నారు చలి కాలం నేపథ్యంలో గుండె సంబంధిత వ్యాది వైద్య నిపుణులను నియమించాలని ఇతర వైద్యుల ఖాళీలు భర్తీ చేయాలి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎక్స్ రే మిషన్ ఏర్పాటు చేయాలని గోదావరిఖని టిటిసి రిఫ్రెషర్ క్లాసులకు వెళ్లే ఆపరేటర్లకు వెహికల్ డ్రైవర్లకు ఇతర టెక్నీషియన్స్ కు రాకపోకల ఓడి ఇవ్వాలని, ఇన్సెంటివ్ పునః సమీక్షించాలని, కమిటీలతో కాలయాపన చేయకుండా ఈ పి ఆపరేటర్లకు సంబంధించి సూటబుల్ జాబ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఇతర ఏరియా నుంచి మణుగూరు శిక్షణకు వచ్చిన ట్రైనీ ఆపరేటర్లకు క్వార్టర్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఆపరేటర్లు తెలిపిన పలు సమస్యలపై ఏరియా జీఎం సానుకూలంగా స్పందించారని తమ పరిధిలో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పరిష్కారానికి తగు చర్యలు చేపడుతామాని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎండి రజాక్ పాషా, ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్, గుర్తింపు సంఘం నాయకులు వి ప్రభాకర్ రావు, ఈపీ ఆపరేటర్లు నా సర్ పాషా,జి ఇస్సాక్,షేక్ మహబూబ్ జానీ, భూక్య అంజి, సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.

### సర్వయ్య కుటుంబాన్ని పరామర్శించిన

## యాదవ మహాసభ నాయకులు



**కామేపల్లి సెప్టెంబర్ 22 (విజయం న్యూస్):** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఇమ్మడి సరవయ్య దశదినకర్మలకు అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

సర్వయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వయ్య లేని లోటు తీర్చలేనిదని, వారి కుటుంబానికి ఎల్లవేళలా మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, ఇమ్మడి రామనాథం, కాట్రాల రాంబాబు, ఎంపీటీసీ గబ్రు నాయక్, వెంకట బిక్షం, కాట్రాల వీరబాబు, నారాయణరెడ్డి, బిజెపి నాయకులు జాల శ్రీను యాదవ్ ,యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 28వ తేదీన జరిగే సిఐటియు మండల మహాసభను జయప్రదం చేయండి

**పెనుబల్లి అక్టోబర్ 22 (విజయం న్యూస్):** శుక్రవారం గ్రామపంచాయతీ పరిధిలో రింగ్ సెంటర్ నందు వివిధ రంగాల సిఐటియు నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం మిద్దె స్వామి అధ్యక్షతన జరిగింది.సమా వేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ.ఈనెల 28వ తేదీన పెనుబల్లి మండలంలో ఆర్కే ఫంక్షన్ హాలు నందు సిఐటియు మండల మహాసభ నిర్వహి స్తున్నామని ఈ సభకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని కార్మికులందరూ ఈ సభకు వచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఆటో హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని ఆయన డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలి వర్కర్స్ అన్నపురెడ్డి లక్ష్మయ్య,చీపు వెంకటేశ్వ రరావు ,బుడ్డయ్య, గోవిందరావు, శ్రీను, భాష, బుర్రి వెంకటేశ్వరరావు, బెజవాడ పుల్లయ్య, నాగయ్య, చెన్నారావు తదితరులు పాల్గొన్నా రు.

## ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు

**అశ్వాపురం,అక్టోబర్ 22(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని చింతిర్యాల క్రాస్ రోడ్డు వద్ద కొమురం భీమ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు పోడియం అనిల్ కుమార్ అధ్యక్షతన కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ భవన్ కార్యాలయం వద్ద జరిగిన జయంతి వేడుకల



కార్యక్రమంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు కొమరం భీమ్ నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసుల జీవన ఉపాధి కోసం, భూమి కోసం ,భుక్తి కోసం ఆదివాసి హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో వారిపై ఉద్యమ పోరాటం చేస్తూ సమస్త ఆదివాసి ప్రజల కోసం ఆయన ప్రాణాన్ని పణంగా పెట్టారు అని అన్నారు.

ఆదివాసీలు ధైర్యంగా క్షేమంగా బ్రతుకుతున్నారంటే కొమరం భీం వల్లేనని, ఆయన ప్రాణ త్యాగం, ఆయన పోరాటం మరువలేనిదని ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి నాయకులు బట్ట సత్యనారాయణ, బోడిక వెంకటేశ్వర్లు, చాప ముత్తయ్య, పొడియం సుజాత, కల్లూరి నరసింహారావు, కోరెం రామారావు, తెల్లం వెంకటేశ్వర్లు, ఊకె నాగరాజు, యలకం నాగార్జున, వర్సా వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిసిసికి ఎలాంటి అర్హతలు లేవు...

- పోదెం వీరయ్యను డీసీసీ పదవి నుండి తక్షణమే తొలగించాలి

**మణుగూరు అక్టోబర్ 22( విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి



అహర్నిశలు కృషి చేసిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురజాల గోపి ని అధ్యక్ష పదవి నుండి తీసే అధికారం డిసిసి కి లేదని. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిసిసి కి సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్టుగా ఎమ్మెల్యే పోదెం వీరయ్య వ్యవహరిస్తున్నారని. డిసిసి అధ్యక్ష పదవి తొలగించేదాకా కాంగ్రెస్ పార్టీ తరఫున మేము పోరాటం చేస్తామన్నారు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేయకుండా సభ్యులకు తెలియకుండా మండల అధ్యక్ష పదవి నుండి పనిచేసే వారిని తొలగిస్తూ అడుగులకు మడుగులు వత్తుతూ, భజన చేసేవారిని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ వినాశనానికి పూను కుంటున్న పోదేం వీరయ్యను డీసీసీ నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసారు. మతిస్థిమితం లేని పనికి మాలిన నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ నీ తొక్కాలని చూస్తే చూస్తూ ఊరుకోమని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు,

**నోట్:** డిసిసి పదవి నుండి పోదెం వీరయ్యను తొలగించకపోతే మణుగూరు మండలంలో 2000 మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు ముకుమ్మడి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని మణుగూరు మండల సీనియర్ నాయకులు బూర్గుల నరసయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ జానాపాటి వేణు,ఉపాధ్యక్షుడు ఎండి. షకీల్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎండి షరీఫ్ ఉపాధ్యక్షులు పులిపాటి పాపారావు, కోడెమ్ సాంబశివరావు మాజీ ఎంపిటిసి ముక్కెర లక్ష్మణ్,కొమరం.సైదులు, మడకం.శ్రీను, మాలోత్ కిషన్,దేవి, కొమరం కృష్ణవేణి, పాయం. రాజమ్మ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టపాసుల మేళ..ధరలు అదిరిపోయేలా..

### చిరు వ్యాపారులపై బడా వ్యాపారుల ధరల దండకం

### పైన పెరిగాయంటూ రెట్టింపు ధరలకు విక్రయాలు

### రూ. కోటిపైన ఆదాయం అని అంటున్న వినియోగ దారులు

**(సత్తుపల్లి- విజయం న్యూస్):** ప్రతి వస్తువుకు ఎంఆర్పీ ధర ఉంటుంది.. అందుకు ప్రభుత్వ ఆమోదముంటుంది.. కానీ ఒక టపాసులకు మాత్రమే ఎంఆర్పీ ఎందుకు ఉండదనేది పలువురి ప్రశ్న.. ప్రభుత్వ అనుమతి లేకుండా అడ్డగోలుగా రవాణా చేసే సరుకుకు ఎంఆర్పీ ధర ఎలా ఉంటుందని మరికొందరు ప్రశ్న. నిజంగానే డంఫ్ గా చేసుకుని, రెండు, మూడు రోజుల సమయం ఉందనగా టపాసులను లారీల్లో డంఫ్ తరలిస్తున్న పరిస్థితి ఉంది. ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసే ప్రతి టపాసుల దుకాణాలకు సత్తుపల్లి కేంద్రంగా ఏర్పాటు చేసిన డంఫ్ కేంద్రం నుంచి బాణసంచాలు తరలివెళ్తున్నట్లు తెలుస్తోంది. ఆ డంప్ చేసే కేంద్రం ప్రభుత్వ



నిబంధనల ప్రకారం ఉందా..? టపాసులు నిబంధనల ప్రకారం విక్రయిస్తున్నారా..? ప్రభుత్వ నిబంధనలకు తగినట్లుగా ఎంఆర్పీ కల్గి ఉన్న టపాసులను విక్రయాలు చేస్తున్నారా..? అనే విషయాలనే అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి తనిఖీలు చేసిన పాపాన పోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో సత్తుపల్లి కేంద్రంగా విక్రయాలు చేసే వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని చెబుతున్నారు.

ఇందులో ఏది నిజమో తెలియదు కానీ.. బాణసంచా విక్రయాల్లో మాత్రం అడ్డగోలుగా దండుకుంటున్నట్లుగానే కనిపిస్తోంది.. ఇతర రాష్ట్రాల నుంచి బారీ ఎత్తుగా ఒకే సారి కోట్ల రూపాయల విలువ చేసే మందు సామాగ్రిని డంప్ చేసే వ్యాపారులు, కిందిస్థాయి వ్యాపారులకు మాత్రం అడ్డగోలుగా విక్రయాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.. ఇక సత్తుపల్లి డివిజన్ లో అయితే బడా వ్యాపారుల కన్నుసన్నాల్లోనే అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.. ఓ వ్యాపారి ఇతర రాష్ట్రాల నుంచి ఆరు నెలల ముందుగానే బాణసంచాలను తీసుకొచ్చి స్టాక్ చేసుకుని, అప్పటి రేటు కాకుండా ఇప్పటి ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో చాలా తక్కువ ధరలు పలికే ఈ టపాసులు వాటికి ఎంఆర్పీ ఉండకపోవడంతో ఆయనకు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయాలు చేసే పరిస్థితి ఉంది. ఎవరైనా ప్రశ్నిస్తే వారికి టపాసులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడే పరిస్థితి ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే టపాసుల రవాణా కూడా అడ్డగోలుగా రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది. చాలా జాగ్రత్తగా రవాణా చేయాల్సి ఉండగా లారీల్లో, ప్రైవేట్ వాహనాల్లో ఇష్టానుసారంగా బాణసంచాలను తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఉమ్మడి జిల్లాకు రవాణా**

టపాసుల వ్యాపార కేంద్రంగా సత్తుపల్లి మండల కేంద్రం మారిందనే చెప్పాలి. అక్కడ కొందరు వ్యాపారులు ఆరు నెలల ముందుగానే బాణసంచాలను

**ఈ ఏడాది రెట్టింపు ధరల్లో**

గతేడాది కంటే ఈ ఏడాది బాణాసంచా ధరలు మరింతగా రెట్టింపు ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఎన్నడు లేనంతగా రూ.200 ఉండే వాలా, ఇప్పుడు రూ.400 ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇతర రాష్ట్రాల్లో ధరలు పెరిగాయో, లేదో తెలియదు కానీ ఇక్కడ బడా వ్యాపారులు, స్టాక్ పాయింట్లను నడిపే వ్యాపారులు మాత్రం అమాంతంగా ధరలను పెంచినట్లు ప్రచారం జరుగుతోంది. గత మూడేళ్ల పాటు కరోనా సమయంలో ఖాళీగా ఉన్న సందర్భంలో అప్పటి ఆదాయాన్ని కూడా ఇప్పుడే పూడ్చుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. అందుకే పైన ధరలు పెరిగాయనే సాకుతూ కింద వ్యాపారులకు మరింత ధరల్లో విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం. ఇలాంటి వాటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే పరిస్థితి కరువైంది.. ఇప్పటికైన ప్రజల అభిప్రాయాలను, ఆరోపణలను అధికారులు పట్టించుకుంటారో..? వదిలేస్తారో..? వేచి చూడాల్సిందే..?

# ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు సొసైటీ పెత్తనం

- ప్రభుత్వ స్థలాన్ని కూడా కాపడలేని ప్రభుత్వ అధికారులు
- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అక్రమాలను అవకతవకలను ఆపేది ఎవరు
- డబ్బు బలంతో అధికారులను సైతం కొనేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాగోతం

**భద్రాచలం, అక్టోబర్ 22(విజయం న్యూస్):** భద్రాచలం పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పేరుతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కు సంబంధించిన స్థలాన్ని వాడుకుంటూ వారికి అనుకలమైన వాటిగా మార్చుకుంటూ ప్రస్తుతం కలశాల అధీనం లో ఉన్న స్థలంలో




బిల్డింగ్ కట్టడానికి ప్రయత్నాలు చేస్తున్న గాని అధికారులు సైతం వత్తాసు పలకడంలో ఉన్న అవాంతరాలు ఏంటో తెలియని పరిస్థితి అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు గత మూడేళ్ళుగా సొసైటీ పై వచ్చే ఆదాయాన్ని సైతం తినేస్తున్నారు ఇంతవరకు సొసైటీ కొత్త కమిటీలను ఏర్పాటు చేయకుండా ఉన్న కమిటీ తో నే పెత్తనాలు చేస్తున్న గాని అడిగేవారు లేకపోవడం గమనార్హం ఇదే రీతిలో ప్రైవేటు సొసైటీ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ వారు ప్రభుత్వ స్థలాల్లో భవనాలు కట్టుకుంటు పోతే ప్రజలకు ఎం న్యాయం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న అక్రమాలను అవకతవకలపై చర్యలు తీసుకొని యెడల విద్యార్థి యువజన సంకల్పన సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# చేనేత వస్త్రాల పై 5శాతం జీఎస్టీ విధించడం బాధాకరం

- చేనేత పరిశ్రమకు చేయూతను అందించింది సీఎం కేసీఆర్
- చేనేత పరిశ్రమను కేసీఆర్ కాపాడితే.. మోడీ నాశనం చేయాలని చూస్తున్నాడు
- బీజేపీ పై మండిపడిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5% జీఎస్టీ విధించడం బాధాకరమని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ రంగులు, నూలు తదితర వస్తువుల ధరలు పెరగటంతో అనేక ఇబ్బందులతో వస్త్రాలు తయారు చేస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేనేత రంగంపై 5శాతం జీఎస్టీ విధించడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, బతుకమ్మ చిరాల ద్వరా ఉపాధిని పెంచి వారి రంగాన్ని ఆడుకోవడం ద్వారా ఇప్పుడిప్పుడే కుదిట పడిన తరుణంలో ఇలాంటి నిర్ణయంతో మళ్ళీ చేనేత కార్మికులు కష్టాలను ఎదుర్కొంటారు అన్నారు.




దీనిపై కేంద్రం మళ్ళీ పునరాలోచించాలని విధించిన జీఎస్టీ ని తక్షణమే ఎత్తివేయాలని మంత్రి పువ్వాడ డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన ధరలతో చేనేత రంగం కూరుకుపోయిందని, పెరిగిన చేనేత ముడిసరుకుల ధరలతో చీరకు గిట్టుబాటు లేకుండా పోయిందన్నారు. రెండేళ్ల క్రితం కిలో రేషం ధర రూ.3 వేలు ఉంటే ప్రస్తుతం రూ.5 వేలకు పెరిగిందని, వార్పు, జరీ, అద్దకం ప్రతిదాని ధరలూ పెరిగాయన్నారు. ధరలు పెరిగినా చీరల రేటు మాత్రం ఆ స్థాయిలో పెరగలేదన్నారు ఈ నేపథ్యంలో పన్నుల భారం మోపితే ఉన్న కొద్దిపాటి ఆదాయం కూడా కోల్పోకతప్పదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. చేనేత పరిశ్రమను కేంద్ర పాలకుల నిర్లక్ష్యంతో ఈ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థం అయ్యిందని, ఇది చాలదన్నట్లు మళ్లీ జీఎస్టీ బాదుడు మోపడం దుర్మార్గం అన్నారు. బిజెపి ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత ఒక మాట చెబుతోందని ధ్వజమెత్తారు. 2017లో కేంద్ర ప్రభుత్వం 149 పరిశ్రమలకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చిందని, ఇందులో చేనేత రంగం లేదని గుర్తు చేశారు. ఉపాధి రంగంగా ఉన్న చేనేతపై పన్నుల భారాలు వేయరాదని స్పష్టమైన నిబంధన ఉన్నా బిజెపి దానిని ఉల్లంఘిస్తు చేనేతకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. చేనేతకు జీఎస్టీని మినహాయించకపోతే ఆ రంగమే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఈ రంగంలో ఆదాయం చాలా తగ్గిందన్నారు. చీరకు గిట్టుబాటు ధరలు లేక ఆయా రంగం నిర్వాహకులు అప్పులు చేయాల్సి పరిస్థితి వస్తోందన్నారు. గత రెండేళ్లతో పోలిస్తే చేనేత ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, పెట్టుబడులు కూడా చేతికొచ్చే పరిస్థితి కన్పించడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో జీఎస్టీ రూపంలో పన్నుల భారాలు వేస్తే చీరలు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకురారని, తద్వారా కార్మికుడు ఉపాధి కోల్పోతాడని వివరించారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి, చేనేతకు జీఎస్టీ పన్నుల భారాల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# దేశాన్ని కాపాడేందుకే రాహుల్ పాదయాత్ర

- అక్కడ జోరుగా రాహుల్ పాదయాత్ర
- ఇక్కడ జోరుగా జావిద్ చేపట్టిన గ్రామయాత్ర
- ఖమ్మం నగరకమిటీ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర పై ముమ్మర ప్రచారం
- నెల రోజుల విరామం లేకుండా కార్యక్రమాలు
- పల్లె ప్రజలకు అవగాహణ కల్పిస్తున్న యాత్ర రథసారథి జావిద్
- ఎండీ.జావిద్ ఆధ్వర్యంలో మక్తల్‌కు బయలుదేరిన వందలాది మందికార్యకర్తలు

**ఖమ్మం, అక్టోబర్ 22:** దేశం విచ్ఛనం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ.. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ కుట్రపన్నుతున్నారు.. దేశ సంపదను, వనరులను అందినకాడికి దండుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు, పీసీసీ




మెంబర్ ఎండీ.జావిద్ ఆరోపించారు. ఇప్పటికే రైల్వే, బీఎస్ఎన్ఎల్ లాంటి పెద్ద పెద్ద సంస్థలను అధాని, అంబానీలకు అమ్మిన కేంద్రప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను వదలకుండా ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారు.. అందినకాడికి దోచుకుంటున్నారని, అవసరమైనప్పుడల్లా ధరలను పెంచేస్తే ప్రజలపై మరింత భారం మోపుతున్నారని ఆరోపించారు. ఇలాంటి తరుణంలో భారతదేశం అర్థిక భారం మోచే పరిస్థితి కనిపిస్తుంది.. మరో శ్రీలంక గా మారుస్తారేమోననే భయంతో 60ఏళ్ల పాటు దేశసేవకే అంకితమైన కుటుంబంలో జన్మించిన మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ దేశ రక్షణ కోసం కంకణం కట్టారని అన్నారు. దేశ విచ్ఛనశక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రజలకు అవగాహణ కల్పించేందుకు నడుంబిగించారని, అందులో భాగంగా పుట్టిందే భారత్ జోడో పాదయాత్ర. కులమతబేదాలు లేకుండా ఐక్యమత్యంతో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండే భారతీయుల నడుమ మతవిద్వేశాలతో రెచ్చగొట్టి ప్రజలను విచ్ఛిన్నం చేసి పబ్బం గడుపుకునేందుకు చూస్తున్న బీజేపీ శక్తుల నుంచి దేశాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని అన్నారు. ఆయన రారాజు, ఆయన కాలుమీద కాలేసుకుని ఇంట్లో కుర్చొని బతకొచ్చని, కానీ దేశ ప్రజలు నాశనం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకే రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని అన్నారు. చాలా మంది రాహుల్ గాంధీ పాదయాత్ర ఎందుకు చేపట్టారని ప్రశ్నిస్తున్న తరుణంలో పల్లెపల్లెన భారత్ జోడో యాత్ర లక్ష్యం తెలియాలనే లక్ష్యంతో ఖమ్మం నియోజకవర్గంలో విస్తృత్తంగా ప్రచారం చేపట్టామని అన్నారు. గత రెండు నెలల నుంచి భారత్ జోడో యాత్రపై అనేక కార్యక్రమాలను ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టిన రోజున ఆయనకు సంఘీభావంగా ఖమ్మం నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టడం జరిగిందని, వాల్ పోస్టర్లను, వాల్ పెయింట్లను వేసి సామాన్య ప్రజలకు కూడా అవగాహణ కల్పించడం జరిగిందన్నారు. అలాగే అనేక అవగాహణ సమావేశాలను నిర్వహించినట్లు తెలిపారు. అంతే కాకుండా భారత్ జోడో యాత్ర లక్ష్యాన్ని ప్రజలకు మరింతగా చేరవేసేందుకు ఈనెల 10న ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం, జింకలతండా గ్రామం నుంచి భారత్ జోడో గ్రామ యాత్ర పేరుతో చేపట్టానని అన్నారు. సుమారు 150



రోజుల పాటు ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఏడు డివిజన్లలో పాదయాత్రను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే రెండు నెలల నుంచి అవగాహణ కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారత్ జోడో యాత్ర ప్రవేశిస్తున్న తరుణంలో ఖమ్మం నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను, కార్యకర్తలను తరలించి భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీకి సంపూర్ణ మద్దతు తెలిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భారత్ జోడో యాత్ర గురించి ప్రజలందరు అవగాహణ కల్గి ఉండాలని కోరారు.. రాహుల్ గాంధీ చేసే పాదయాత్ర పదవుల కోసం చేస్తున్న యాత్ర కాదని, భారతజాతి కోసం చేస్తున్న త్యాగమని కొనియాడారు. ఏ నాయకుడు ఇలాంటి త్యాగం చేయబోరని అన్నారు. రాహుల్ గాంధీ నాయనమ్మ ఇందిరిగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారని, దేశం కోసం ప్రాణత్యాగం చేశారని అన్నారు. బీజేపీ నుంచి ఏ నాయకుడు కూడా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్రలేదన్నారు. వారి స్వార్థం కోసం, స్వలాభం కోసం మాత్రమే పనిచేశారని అన్నారు. అందుకే ప్రజలకు మనవి చేసేదేమిటంటే రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు ప్రజలందరు స్వచ్ఛంధంగా సంఘీభావం తెలిపి, ప్రజల బలమేంటో దేశ నాశనాన్ని కోరుకుంటున్న విచ్ఛినశక్తులకు చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 23న తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న రాహుల్ గాంధీ పాదయాత్ర 12 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని, ఈ యాత్రకు ప్రజలందరు సంపూర్ణంగా మద్దుతు తెలుపుతూ పాదయాత్రలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి మొదటి సారి మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ కు అవకాశం వచ్చినప్పటికి ఆ పదవిని కాపాడుకునే పనిలో తప్ప, నియోజకవర్గ అభివద్ధి విషయంలో సక్సెస్ కాలేకపోయారని, హామిలు ఇవ్వడం తప్ప అమలు చేసిందేమి లేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు చేయడానికి 100ఏళ్ల బడ్జెట్ సరిపోదని, ప్రజలను మాయమాటలతో గారడి చేసి మోసం చేస్తున్నారని ఆరోపించారు. అక్కడ సీఎంకు, ఇక్కడ మంత్రి పువ్వడ అజయ్ కి ప్రజలు బుద్ధి చెప్పే సమయం రానే వచ్చిందన్నారు.

### రాహుల్ గాంధీ పాదయాత్రకు ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని మక్తల్ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఖమ్మం నియోజకవర్గం నుంచి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు, పీసీసీ మెంబర్ ఎండీ.జావిద్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి స్వాగతం పలికేందుకు భారీగా జనం తరలివెళ్లారు. సుమారు 500 మంది కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో రాహుల్ గాంధీ పాదయాత్రకు స్వాగతం పలికేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు ఎండీ.జావిద్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

# రాహుల్ గాంధీ పాదయాత్రకు తరలిన నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ శ్రేణులు

**నేలకొండపల్లి, అక్టోబర్ 22(విజయంన్యూస్):** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఆదివారం తెలంగాణకు వస్తున్న సందర్భంలో ఆయనకు స్వాగతం పలికేందుకుగాను తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆదేశానుసారం టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అధ్వర్యంలో భారత్ జోడో యాత్రకు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు మహుబూబ్ నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని సరిహద్దు ప్రాంతానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,పాలేరు నియోజకవర్గ OBC సెల్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ,వున్నం వెంకటేశ్వర్లు,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్,మార్తి కోటి,లంజపల్లి వీరబాబు,గట్టిగుండ్ల విజయ్,




ధనవాత్ సంతోష్,భూక్యా బాలాజీ,కుమ్మరి వీరబాబు,చిర్రా హరీష్, పర్వత కనకయ్య,జగదీష్,ధనుస్సు, ధనవత్ హరీష్,రహీమ్,బచ్చలికూరి వంశీ,మార్తి సురేష్,భాను ప్రసాద్,కర్రి క్రిష్ట,తిరపతిరావు, సురేందర్, దేవపోంగు నాగరాజు, బోడ్డు మధు,చీమ విజయ్,ఫచ్చిపాల సాయి, మధు, ధనవత్ మధు,ఇరుగు మధు,తోళ్ళ శాంత్ ప్రసాద్, సందీప్ ఇరుగు,తోళ్ళ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో ఎంపీ రవిచంద్ర విస్తృత ప్రచారం

- మర్రిగూడలో ఇంటింట ప్రచారం
- నామాపురం,గుజ్జలలో ఆత్మీయ సమ్మేళనాలు

**(ఖమ్మంప్రతినిధి -విజయం న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డికి ఘన విజయం చేకూర్చేందుకు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్నూరుకాపు ప్రముఖులు



సర్ధార్ పుట్టం పురుషోత్తం,చల్లా హరిశంకర్,ఆకుల రజిత్ లతో కలిసి ఆత్మీయ సమ్మేళనాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదట గట్టుప్పల్ మండలం నామాపురంలో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో వారంతా మాట్లాడి గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఆ తర్వాత నామాపురంలో పలు వాడల్లో కాలినడకన తిరిగి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి గురించి వివరించారు.మర్రిగూడ మండల కేంద్రంలో ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గులాబీ శ్రేణులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మర్రిగూడలో బీజేపీకి చెందిన,నారాయణపురం మండలం గుజ్జలో కాంగ్రెసు నాయకులలో మంతనాలు జరిపి రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసిన, చేస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం గురించి ఎంపీ వివరించారు.గుజ్జ రామాలయంలో తెలంగాణను అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి జాతీయ పార్టీని నెలకొల్పిన కేసీఆర్ ఆశీర్వదించాల్సిందిగా కోరుతూ ప్రత్యేక పూజలు



చేశారు.అటుతర్వాత మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో వద్దిరాజు ప్రసంగిస్తూ మున్నూరుకాపులు,బిసిల ఉన్నతికి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.ఎన్నికల ప్రచారంలో ఎంపీ వెంట మున్నూరుకాపు ప్రముఖులు విష్ణు జగతి, పర్వతం సతీష్,సత్తినేని శ్రీనివాస్,ఉప్పు సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు ఆదినారాయణ,వాసాల వెంకటేష్, గుండ్లపల్లి శేషగిరిరావు, పాశం కిరణ్ తదితరులు ఉన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న : ఎమ్.ఎల్.ఎ మెచ్చా

**అశ్వారావుపేట అక్టోబర్ 22( విజయం న్యూస్):** అన్ని దానాలోకెల్లా రక్తదానం మిన్న అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం నాడు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నందు ముఖ్యఅతిథిగా పాల్గొని శిభిరాన్ని




ప్రారంభించి ప్రసంగించారు.రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతలు కండి అని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా యువత ఇలాంటి కార్యక్రమంలో ముందుండాలని అభిలాషించారు.పెద్ద ఎత్తున యువత రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వ్యక్తులకు పండ్లు అందచేసి ,దానం చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకువర్గాల సంక్షేమాన్ని కోరి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమస్యలు ఉన్నాయని తెలిస్తే చాలు పరిష్కారం చూపేందుకు అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. కార్యకర్తలకు అండగా ఉంటూ.. వారి




కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటూ వస్తున్నానని రానున్న రోజులలో మరింత అండగా ఉంటూ ముందుకు సాగుతానని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పట్టణంలో పలువురు అయ్యప్పల పిలుపు మేరకు అయ్యప్ప దీక్ష వద్దకు చేరుకొని ఆశీర్వాదం అందుకున్నారు. ఉద్యమకారుడు ముబారక్ బాబా ఇంటికి వెళ్లి వారి అమ్మ ఆరోగ్య విషయాలు స్వయంగా అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, అశ్వారావుపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, గొడవర్తి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పనింద్ర, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జుజ్జూరి వెంకన్న బాబు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ బిర్రం వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, యువజన నాయకులు కలపాల శ్రీనివాసరావు, ఎస్సై బి రాజేష్ కుమార్, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, పేరాయి గూడెం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిప్పనపల్లి బజార్ అయ్యా, వార్డు సభ్యులు చిప్పనపల్లి శ్రీను, గాండ్లగూడెం తెరాస నాయకులు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి మరియు నాగులమ్మ తల్లి ఆలయాలను
# దర్శించుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం అక్టోబర్ 22 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం అశ్వాపురం మండలం సండ్రాళ్ళ బోడు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి బండ్లసిరి గుట్ట నందు వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు నాగులమ్మ తల్లి ఆలయాలను దర్శించుకుని పూజా కార్యక్రమంలో



పాల్గొన్ని నాగమ్మ తల్లి గుడి ఆలయానికి విద్యుత్ సదుపాయాన్ని అందించాలని ఎమ్మార్వో సురేష్‌తో మాట్లాడి & మిగతా సమస్యల ని స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చిన అశ్వాపురం మండలం BRS పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ZPTC సుదిరెడ్డి సులోక్షణ,మండల BRS పార్టీ అధ్యక్షుడు కోడి అమారేందర్ యాదవ్,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,స్థానిక సర్పంచ్ కుంజ రామారావు, పంచాయతీ సెక్రెటరీ పూజ,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు చిలక వెంకటరమయ్య,చంచ్చు రామ్మూర్తి,నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు లాంకెల రమేష్,యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,మండల SC సెల్ కమిటీ అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ,యువజన నాయ కులు పిట్టా శ్రీను,మర్రి రాంబాబు,జూపల్లి కిరణ్ మందా రాంబాబు,జెన్నీ రాజశేఖర్,సోమ్లా నాయక్,మడిపల్లి రమేష్,తోకల వెంకటేశ్వర్లు,నండ్రు సురేష్,ఏర్పుల నరేష్,డేవిడ్,మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన ఎంపీటీసీ తాటి పూజిత

**అశ్వాపురం సెప్టెంబర్ 22(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామం లోని "తంగేడు పంచమయ్య" కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబం పేదరికం తో ఇబ్బంది పడుతున్న తరుణంలో పంచమయ్య దశదినకర్మలకు 50 కేజీల బియ్యం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన తుమ్మల చెరువు ఎంపీటీసీ తాటి పూజిత.ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కోరేం రామారావు,తాటి రాంబాబు,తాటి వెంకటేశ్వర్లు,వార్డు మెంబర్ తాటి వెంకటరమణమ్మ,తంగేడు విజయ లక్ష్మి,తంగేడు బాలరాజు,పూసం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి స్తంభాల గుడికి
# రూ.20వేల విరాళం

**అశ్వాపురం, అక్టోబర్ 22,(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని కాల్వ బజార్ నందు శ్రీ శ్రీ మహాలక్ష్మి స్తంభాల ఆలయాన్ని గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సందర్శించి



ఆలయానికి 20 వేల రూపాయలు విరాళంగా ఇస్తా అని హామీ ఇచ్చినా ప్రకారం శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ కి రూ 20000 అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుదిరెడ్డి సులోక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చిలక వెంకటరమయ్య, చుంచ్చు రామ్మూర్తి, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు లాంకెల రమేష్, యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ,యువజన నాయకులు పిట్టా శ్రీను,మర్రి రాంబాబు,జూపల్లి కిరణ్ మందా రాంబాబు,జెన్నీ రాజశేఖర్,సోమ్లా నాయక్,మడిపల్లి రమేష్,తోకల వెంకటేశ్వర్లు, నండ్రు సురేష్, ఏర్పుల నరేష్, గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి

**ఏన్కూరు, అక్టోబర్ 22(విజయం న్యూస్):** ఏన్కూరులోని కొమరం భీం విగ్రహం దగ్గర శనివారం మండల కొమరం భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ 121వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మా ఊళ్లో-మా రాజ్యం, జల్-



జంగిల్-జమీన్ అనే నినాదంతో ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసీల స్వయం పాలన కావాలని నిజాం ప్రభుత్వంపై విరోచిత పోరాటం చేసిన మహనీయుడు కొమరం భీమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కం చందు, దొర, పూసం సుధీర్, తదితరులు పాల్గొన్నారు.







# దుకాణాల అనుమతుల్లో... గోల్‌మాల్.. నిజమేనా..?

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 22(విజయంన్యూస్):** దీపావళి అంటే అందరికి ఇష్టమైన పర్వదినం. చిన్నారుల నుంచి పెద్దల వరకు సంబురంగా చేసుకునే వేడుక.. దేశవ్యాప్తంగా సంబురంగా జరిగే ఈ వేడకలను ఖమ్మం జిల్లాలో కూడా ఘనంగా జరుపుకుంటారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు బాణాసంచాలు కాలుస్తూ సందడి చేస్తుంటారు. యువత ఎక్కువగా మక్కువ చూపుతూ వేలల్లో ఖర్చు చేస్తూ టపాసులను కాల్చడం మనందరికి తెలిసిందే. అందులో భాగంగానే వ్యాపారులు భారీగా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసి టపాసులను విక్రయాలు చేస్తుంటారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా జిల్లా వ్యాప్తంగా 397 దుకాణాలకు అనుమతుల కోసం ఆన్ లైన్ చేయగా, మొత్తం దరఖాస్తులను అధికారులు అనుమతులిచ్చారు. అయితే ఎక్కువగా ఖమ్మం నగరంలో ఎక్కువ దుకాణాలను ఏర్పాటు చేయగా, సత్తుపల్లి, మధిర డివిజన్లలో దుకాణాలను ఏర్పాటు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది కూడా ఖమ్మం నగరంలో భారీగా టపాసుల దుకాణాలకు అధికారులు అనుమతులిచ్చారు. గతేడాది 100 షాపులకు అనుమతులీవ్వగా, ఈ ఏడాది 137 దుకాణాలకు అనుమతులిచ్చారు. అంటే గతేడాది కంటే ఈ ఏడాది 37 షాపులు పెరిగాయి. గత పదేళ్ల క్రిత 30 నుంచి 50 షాపులు మాత్రమే ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసుకునేవారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో దుకాణాలను ఏర్పాటు చేసుకునే పరిస్థితి ఉండేది. ఏడాదికేడాది టపాసులను కాల్చేవారు ఎక్కువ కావడం వ్యాపారంలో పోటీ తత్వం ఎక్కువగా కావడం నిరుద్యోగ సమస్య కారణంగా దుకాణాలు పెట్టుకోవాలనే ఆలోచనతో యువత ముందుకు రావడంతో ఏడాదికేడాది దుకాణాలు పెరిగాయి. అందులో భాగానే ఈ ఏడాది 137 దుకాణాలను పెట్టుకోవాల్సి వచ్చింది.

## ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తప్పవు : సీపీ

టపాసుల దుకాణాల విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పలు మీడియాలో కథనాలు వస్తున్నాయని, వాటి విషయంలో స్పందించేందుకు సిద్దంగా పోలీస్ శాఖ ఉందని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే కచ్చితంగా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్.వారియర్ అన్నారు. ఖమ్మం కమీషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ టపాసుల దుకాణాలు పెట్టుకునేవారు ప్రైవేట్ వ్యక్తులను సంప్రదించి వారికి అదనపు డబ్బులు ఇస్తున్నారనే ప్రచారం జరుగుతుందన్నారు. కానీ ఎక్కడ కూడా చిన్న ఫిర్యాదు రాలేదన్నారు. ఏ ఒక్కరు ఫిర్యాదు చేసిన కచ్చితంగా విచారణ చేసి అక్రమార్కులను కఠినంగా చర్యలు తీసుకోవడమే కాకుండా రాబోయే భవిష్యత్ లో ఇలాంటివి జరగకుండా చూసుకుంటామన్నారు. ఫిర్యాదు రాకపోతే అవి ఆరోపణలుగానే వదిలేయాల్సి వస్తుందన్నారు. మొత్తానికి ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు అనుమతుల విషయంలో అక్రమాలు జరిగాయా..? జరగలేదా..? అనే విషయంపై ఎక్కడ కూడా స్పష్టత రావడం లేదు..? చూద్దాం పోలీసులు, అధికారులు ప్రత్యేక చోరవ తీసుకుని విచారణ చేస్తారా..? వాళ్లు ఫిర్యాదు లేదని వదిలేస్తారా..? వేచి చూడాల్సిందే.



## ప్రారంభమైన టపాసుల విక్రయాలు



ఈనెల 24న దీపావళి పర్వదినం కాగా, మూడు రోజుల ముందు నుంచే బాణాసంచ వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. పోలీసులు, అధికారులు నాలుగు రోజుల ముందుగానే 137 షాపులకు లాటరీ ద్వారా వ్యాపారులకు షాపులను కేటాయించగా, వారందరు శనివారం దుకాణల్లో టపాసులను ఏర్పాటు చేసుకుని విక్రయాలను ప్రారంభించారు. ప్రతి ఒక్క షాపు యజమానులు శనివారం ప్రత్యేక పూజలు చేసి వ్యాపారాలను ప్రారంభించారు. కాగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన చిరువ్యాపారులు దుకాణాల వద్దకు వచ్చి టపాసులను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఎస్ఆర్అండ్ బీఎన్ఆర్ గ్రౌండ్ కళకళలాడింది. మరో రెండు రోజుల పాటు దుకాణాల్లో టపాసులను విక్రయించనున్నారు.

## దుకాణాల అనుమతుల విషయంలో అవినీతి జరిగిందా..?

ఉమ్మడి జిల్లాలో బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరు మూడు ప్రభుత్వ కార్యాలయాలకు తప్పకుండా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఫైర్, పోలీస్, రెవెన్యూ అనుమతుల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు గాను చలానా కోసం రూ.2500, నోటరీ కోసం రూ.1200, షెడ్డు ఏర్పాటు కోసం రూ.1700 వసూళ్లు చేయాల్సి ఉంది.అధికారులకు ఎలాంటి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ లో దరఖాస్తులను పరిశీలించిన అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాగితాలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు. అందుకు పెద్దగా ఖర్చు ఏమి కాదని, రూ.3 నుంచి రూ.4వేల వరకు మాత్రమే ఖర్చు వస్తుందన్నారు. కానీ ఓ నలుగురు దుకాణల అనుమతి కోసమంటూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది. ఒక్కోక్క షాపు వద్ద నుంచి రెగ్యూలర్ ఖర్చులకంటే 16వేల నుంచి రూ.20వేల వరకు వసూళ్లు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.పోలీసులు, రెవెన్యూ, ఫైర్ తో పాటు నాల్గొవ స్థంబానికి కూడా డబ్బులు ఇవ్వాలని చెప్పి అక్రమంగా డబ్బులు వసూళ్లు చేసినట్లు తెలుస్తోంది. దీంతో సుమారు రూ.20లక్షల వరకు వసూళు చేసినట్లు సమాచారం. అయితే లంచం ఇచ్చేందుకు అంటూ వసూళ్లు చేస్తున్నారా..? లేదంటే దుకాణాల అనుమతి కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారా..? అంటే అధికారులకు, మీడియా వారికి ఇవ్వాలని వసూళ్లు చేస్తున్నట్లుగానే ముమ్మరంగా బహిరంగానే ప్రచారం జరుగుతోంది. అయితే ఇందులో పంచుకున్నదేంతా.? నిజమేంతా..? అబద్దమేంతా..? ఇదంతా నిజమేనా..? కావాలనే కొందరు ప్రచారం చేస్తున్నారా..? నిజమైతే చర్యలు ఎందుకు లేవు..ఫిర్యాదు ఎందుకు చేయరు..? నేటి స్పీడ్ యుగంలో, కండ్ల ముందే కంప్యూటర్, చేతిలోనే సెల్ ఫోన్ ప్రపంచం ఉన్న నేటి తరుణంలో ఒక్క ఫిర్యాదు చేయకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. 137 మందిలో 130 మంది వద్ద డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే ప్రచారం జరుగుతున్న సమయంలో ఏ ఒక్కరైనా ఫిర్యాదు చేయకపోవడం గమనర్హం. కొందరు మాత్రం బహిరంగంగానే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నప్పటికి అవంతా ప్రచారంగానే మిగిలిపోతున్నాయి. అవి నిజమైయినప్పటికి ఫిర్యాదు లేకపోవడంతో అవంతా తూచ్ పిన్నమ్మ అన్నట్లగా మారిపోయాయి.

## అరోపణలు వస్తున్న నేపథ్యంలో విచారణ చేయలేరా..? అంటున్న నేటిజన్లు

టపాసుల దుకాణాలకు అనుమతుల విషయంలో అక్రమాలు జరిగాయని, ఆ నలుగురు కలిసి రూ.20లక్షల వరకు వసూళ్లు చేశారనే ప్రచారం జరుగుతున్న క్రమంలో అధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఉందా..? లేదా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీసులకు ఇంటిలిజెన్సీ, ఎస్బీ, ఫైర్ అధికారులకు, రెవెన్యూ వారికి ప్రత్యేకంగా వింగ్ ఉంటుంది.. వారితో విచారణ చేయించోచ్చు కదా.? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నేటి రాజకీయ ఒత్తిళ్లకు భయపడి ఫిర్యాదు చేసే అవకాశం లేకపోవచ్చు అధికారులు విచారణ చేస్తే బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.. మొత్తానికి దుకాణాల విషయంలో అక్రమాలు జరిగాయనే విషయంపై ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎవరు ఆ విషయాన్ని పెద్దగా పట్టించుకున్న పరిస్థితి లేకపోయింది. దీంతో అక్రమార్కుల వ్యాపారానికి అడ్డు అదుపులేకుండా పోతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

Vijayam TV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం..
ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన
అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టీవి తెలుగు న్యూస్ చానల్